RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

వరంగల్ | శనివారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 303 | నవంబర్ 08, 2025 | వెల : రూ.3-00

దినపత్రిక



బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు..!

4లో..

# వందేమాతరం








- ఘనంగా 150 ఏళ్ల వేడుకలు
- దేశవ్యాప్తంగా దేశభక్తి జ్వరం
- కొత్త శక్తి లభించింది: ప్రధాని మోడీ

**వేద న్యూస్, డెస్క్:**

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఏకం చేసిన జాగృతి గీతం వందేమాతరం. ఆ సమర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి సమర నినాదం గా నిలిచిన వందేమాతరం గీతమును దేశ పౌరులందరూ సగర్వంగా ఆలపించి.. జాతిని ఐక్యం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

**– భారతీయులందరిలో కొత్త స్ఫూర్తి: మోడీ**

దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణంలా నిలిచిన జాతీయ గీతం వందేమాతరం 150ఏళ్ల సందర్భంగా రాజధాని ఢిల్లీలో ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ చారిత్రక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని, వందేమాతరం పారాయణం మధ్య దేశభక్తి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన "వందేమాతరం 150వ వార్షికోత్సవం కార్యక్రమం మనందరిలో కొత్త శక్తి, కొత్త స్ఫూర్తిని నింపుతోంది" అంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ తన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, "ఇవాళ జరిగిన ఉత్సవంలో పాల్గొనడం గర్వంగా ఉంది. వందేమాతరం భారత జాతిని ఏకం చేసిన గీతం. ఇది కేవలం పాట కాదు, దేశాన్ని లేచేలా ప్రేరణ" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు, సాంస్కృతిక సంస్థలు దేశభక్తి గానాలు, నృత్యాలతో సందడి చేశారు. వందేమాతరం రచయిత బంకిమ్ చందర్ చట్టోపాధ్యాయ జీవిత విశేషాలతో పాటు, ఈ గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సాహితీ ప్రముఖులు వందేమాతరం దేశ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.

**– దేశవ్యాప్తంగా విభిన్నంగా ఘనంగా ప్రదర్శనలు**

సాంస్కృతిక కార్యక్రమాల్లో వందేమాతరం వివిధ భారతీయ భాషల్లో ప్రదర్శించగా, దేశ వైవిధ్యంలోని ఐక్యతను ప్రతిబింబించే విధంగా ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థుల భారీ గాన సమూహం స్వరాల్లో మారుమ్రోగిన వందేమాతరం, వేడుక వేదికను దేశభక్తి తరంగాలతో నింపింది. దేశవ్యాప్తంగా కూడా ఈ సందర్భంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు నిర్వహిస్తూ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌గా మారింది. వందేమాతరం తొలి ప్రదర్శన, ఆంధ్రప్రదేశ్–తెలంగాణలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాల్లో ఈ గీతం ఉన్న ప్రేరణాత్మక చరిత్రను గుర్తుచేసుకుంటూ అనేక రాష్ట్రాల్లో విద్యార్థులు ర్యాలీలు, సాంస్కృతిక శోభాయాత్రలు కూడా నిర్వహించారు. 150 ఏళ్ల తర్వాత కూడా దేశంలో ప్రతీ తరానికి ఈ గీతం ప్రేరణనిస్తుంది. ఈ తరహా వేడుకలు యువతలో జాతీయతాభావాన్ని మరింత బలపరుస్తాయని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు..!



- బీఆర్ఎస్, బీజేపీ నేతలకు పొన్నం ప్రభాకర్ కండువా కప్పి స్వాగతం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్ వెంగల్‌రావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. స్థానిక నాయకులు సంజయ్ గౌడ్, ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో చేరిన నేతలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల మద్దతు కాంగ్రెస్ వైపు మరింతగా పెరుగుతుందనే దీనికి ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, శివసేన రెడ్డి, బెల్లయ్య నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల బకాయిల పరిష్కారంపై పెద్ద అడుగు

- రూ.1,200 కోట్లు వెంటనే విడుదల
- త్వరలో పూర్తి క్లియరెన్స్: ఉప సీఎం భట్టి

**వేద న్యూస్, హైదరాబాద్ :**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో జరిగిన సమావేశం విజయవంతంగా ముగిసిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. యాజమాన్యాలకు బకాయిల్లో ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మరో రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేయనున్నట్లు చెప్పారు. మిగిలిన రూ.300 కోట్లు కూడా త్వరలో క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో మొత్తం రూ.1,500 కోట్ల బకాయి సమస్య పరిష్కార దిశగా అడుగులు పడినట్లు భావిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థలో అవసరమైన సంస్కరణలపై చర్చించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కమిటీలో ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు కూడా ఉండనున్నారని చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలు, విద్యా వ్యవస్థ స్థిరత్వం కాపాడడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన కవిత

- నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

**వేద న్యూస్, హైదరాబాద్ :**



చేవెళ్లలో జరిగిన ఘోర బస్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పిల్లల తల్లిదండ్రులను కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ ఘటనలో చనిపోయిన సాయి ప్రియా, నందిని, తనూష తల్లిదండ్రులు ఏళ్లయ్య గౌడ్, అంబికను కలిసి ఓదార్చారు. చికిత్స పొందుతున్న బాధితులను కూడా ఆమె ఆసుపత్రిలో సందర్శించారు. ఈ ప్రమాదంలో మొత్తం 19 మంది మృతిచెందిన విషయాన్ని ఆమె గుర్తుచేసారు. జాతీయ రహదారి–163 నిర్వహణలో నిర్లక్ష్యమే ఈ విషాదానికి కారణమని

మిగతా 4వ పేజీలో..

## జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

– ఎంపీ డా. కడియం కావ్య

**వేద న్యూస్, హైదరాబాద్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్, బంజారా బస్తీల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అప్యాయంగా పలుకరించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 11వ తేదీన జరిగే ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. నగరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి నిరంతరం పాటు పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం తపించే నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# రుద్రూర్ లో వందేమాతరం గీతాలాపన



**వేద న్యూస్, రుద్రూర్:**

వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న, బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదేనని అన్నారు. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదంలా నిలిచింది వందేమాతరం అని పేర్కొన్నారు. బంకిమ్చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని, స్వతంత్ర సమరయోధులకు మనోబలాన్ని ఇచ్చిందని, బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, రుద్రూర్ ఎస్సై సాయన్న, పోలీస్ బృందం, రుద్రూర్ మండల బిజెపి మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల పాల్గొన్నారు.

# మా గ్రామంలో తట్టెడు మన్ను తీయలేదు..!

## - రోడ్లు అంతా గుంతలమయం..పాలనంత మాయాజాలం..!



**వేద న్యూస్, బెజ్జంకి:**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం గ్రామమంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రసమయి బాలకిషన్ వ్యక్తిగత కక్ష్యలకోసం , రాజకీయాల కోసం మంజూరు చేసిన నిధులను రద్దు చేయడం సమాజసం కాదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి ప్రభుత్వంలో గుత్తదారు రోడ్డు మరమ్మత్తుల పనులు మొదలు పెట్టి ఉన్న రోడ్డు సర్వనాశనం చేశాడు. ఇటు గ్రామ రైతులకు, ప్రయాణికులకు చాల ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దిబ్బతున్నది. మీ..మీ రాజకీయ కక్షల కోసం మా గ్రామానికి వచ్చే నిధులను ఆపడం సరైన పద్ధతి కాదని గ్రామస్థులు మండి పడ్డారు. ఈ విషయం మా గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకుల కు అర్థం కావడం లేదా?? ఎందుకు పని ఆగిపోయింది అని ఎందుకు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు??ఎప్పుడు చూసినా పార్టీ రాజకీయ లా గురించి తప్పా గ్రామ అభివృద్ధి గురించీ చిత్తశుద్ధి లేదు! అసలు గెలిచి ఏదో అభివృద్ధి చేస్తున్నాం అని చెప్పే నాయకులు మా గ్రామం లో తట్టెడు మన్ను తీయలేదనీ ఆరోపించారు. వెంటనే రెండు రోడ్డులు పునర్నిర్మాణం చేపట్టాలి లేదంటే గ్రామ ప్రజలందరం కలసి క్యాంపు కార్యాలయంన్నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో తమ గ్రామాల్లో తిరగకుండా చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరిక చేశారు.

# రైతాంగాన్ని నిట్టనిలువుగా దోపిడీ చేశారు..!

**వేద న్యూస్,శాయంపేట:**

కాంగ్రెస్ ప్రభుత్వం రేండునర ఏళ్ళలో ఆరు గ్యారంటీ ల పేర్లతో శుద్ధ అబద్దాలు శూన్య హస్తలు అని బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా గుర్రం రవీందర్ మాట్లాడుతూ ప్రజల ఓట్ల తో గెలిచి రైతులను మభ్యపెట్టి ఇచ్చిన హమీలు అమలు చేయక రైతాంగాన్ని నిట్టనిలువగ దోపిడీ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఏడు వందల ల మంది రైతుల ఆత్మ హత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీ ,నాలుగు వందల మంది ఆటో కార్మికుల ఆత్మహత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీ ,గురుకుల విద్యార్థుల మరణాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అని వారు ఎద్దేవా చేశారు.మొంథ తూపాను వల్ల వేలది ఎకరాలలో వరిధాన్యం పత్తి మిర్చి పంటలకు జరిగిన నష్టాన్ని చూసి చలించి పరమర్శించేందుకు వచ్చిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనచారిని నిత్యం పార్టీలు మార్చే వారు విమర్శిచడం సిగ్గుచేటు అని అన్నారు .ప్రతిపక్ష నేత ఆకాల



**- గుర్రం రవీందర్**

వర్షానికి పంట నష్టాపోయిన రైతుల వ్యవసాయ వరిపోలాలను ఇప్పటివరకు ఏ నాయకుడు ,అధికారులు పర్యావేక్షించిన దాకలలు లేవు .పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు తిరిగి నష్టపోయిన రైతాంగాన్ని అదుకోని ఏకరానికి ఇరవైఐదువేల నష్ట పరిహారం ఇవ్వలని వారు డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ కానీ భూపాలపల్లి ని జిల్లా స్థాయికి తీసుకవచ్చి మూడు వేల కోట్లాతో అభివృద్ధి చేసిన ఘనత మధుసూధనచారిది అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే మాటలు మానుకొని ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్దాపడాలి అని సవాలు విసిరారు.కాంగ్రెస్ పార్టీ లో గతంలో పోటిచేసిన నాయకులు డిపాజిట్ రాని వారు కుడా ఉన్నారు. అది మరిచి స్థానాల గురించి మాట్లడాటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నం అన్నారు .కాంగ్రెస్ పార్టీకి ఇదే చివరి స్థానం కాంగ్రెస్ పార్టీ లో వర్గపోరు ఉన్నద కూర్చీపోరు ఉన్నద ఇటివల మంత్రి బిడ్డ చేసిన వ్యాక్యలే నిదర్శనం అది ప్రజలు గమనిస్తున్నారు. వర్గా పోరు అంటనే కాంగ్రెస్ కు పుట్టినీళ్ళు గళ్ళీ నాయకులు వర్గా పోరు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు మళ్ళించినట్టుంది అన్నారు .ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి స్థాయిని మించిన మాటలు మాట్లడటం మానుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పల్లేబోయిన సారయ్య, మార్క సుదర్శన్,గజ్జి శంకర్ ,యువనాయకులు కొత్తగట్టు సాయిక్రిష్ణ ,అరికిళ్ల విజయ్, బూర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేజ్ గ్రౌండ్లో వందేమాతరం గీతాలపన



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. 7న తేదీన దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించాలని కోరింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా వరంగల్ రంగశాయిపేట కాలేజ్ గ్రౌండ్లో వాగ్బాట యోగ సంఘం సభ్యులు వందేమాతరం గీతాలపన చేశారు.వందేమాతర గీత విశిష్టతను వాకర్స్ కి తెలియజేసారు.

# గుడ్డుతో ఎన్నో లాభాలు




**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ.కాలనీ )రైలుబడి పాఠశాలలో ( ఎగ్ డే ) కార్యక్రమమును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్. మాట్లాడుతూ ఆహారంలో గుడ్డు తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి అన్నారు. ఇందులో మాంసకృత్తులు ప్రోటీన్ అత్యవసరమైన తొమ్మిది అమినో ఆమ్లాలు బి కాంప్లెక్స్ విటమిన్లు డి విటమిన్ ఖనిజాలు దండిగా ఉంటాయని చెప్పడం జరిగింది.అదేవిధంగా ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల కణాల పనితీరు వాటి ఎదుగుదల మెరుగైతుందని చెప్పడం జరిగింది. గుడ్డులో ఉన్నటువంటి పచ్చ సొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించడానికి అనువుగా ఉంటుంది. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షపాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్లు ఒక పరిశోధనలో వెల్లడైందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఏఎన్ఎం రాజవ్వ, ఆశా కార్యకర్తలు లక్ష్మీ ,యేసు మని. తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాయంపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

## - బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) డిమాండ్



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండలం ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలం ను నియోజకవర్గంగా 1978 లో ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపుగా 30 సంవత్సరాలుగా వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యేలుగా కొనసాగారని వారు తెలిపారు. శాయంపేట మండలం నియోజక వర్గం గా ఉన్న సమయం లో సుమారుగా 120 గ్రామాలతో వివిధ మండలాల నియోజకవర్గాల గ్రామాలను కలుపుకొని ఉండేదని అన్నారు. శాయంపేట మండల%శీ% చరిత్ర కలిగిన ప్రాంతం అని చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. శాయంపేట మండలం నియోజకవర్గంగా ఉన్నప్పుడు అభివృద్ధికి దగ్గరవుతున్న క్రమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిలిమిటేషన్ లో భాగంగా శాయంపేట మండలాన్ని నియోజకవర్గం ను తొలగించి, భూపాలపల్లి మండలంను కొత్త నియోజకవర్గంగా చేసి శాయంపేట మండలాన్ని అందులో కలిపారని వాపోయారు. అప్పటి రాజకీయ నాయకుల కుట్రలో భాగంగా ఈ సమస్య వచ్చిందని తెలిపారు. నియోజకవర్గం శాయంపేట నుండి దూరం అవ్వడం మూలంగా అభివృద్ధికి లేక దయనీయ పరిస్థితిలో ఉందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేసే ఆలోచనలో ఉన్నందున తప్పకుండా శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల శాయంపేట మండలంలోని వివిధ రకాల పార్టీల నాయకులను ప్రజాసంఘాలను విద్యార్థి సంఘాలను సబ్బండ వర్గాలను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మోగ్గం సుమన్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ (డాన్) వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి విజ్ఞాన పోటీలు



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన పోటీలు శుక్రవారం జరిగాయి. అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8,9,10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెలుట్ల శ్రావణ్ కుమార్, మాట్లాడుతూ విద్యశాఖ ఆదేశానుసరం ఉన్నత పాఠశాల విద్యార్థులలో నైపుణ్యతను వెలికి తీయడం కోసం ఈ టాలెంట్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా ఎలక్షన్ పోటీలో మొదటి విజేతగా హారిక 10వ తరగతి హైస్కూల్ విలాసాగర్, రెండవ విజేతగా శ్రీవర్ష 9వ తరగతి హైస్కూల్ కొదురుపాక, మూడవ విజేతగా రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్ అలాగే క్విజ్ వ్యక్తిగత పోటీలో మొదటి విజేతగా డి రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్, రెండవ విజేతగా కె అక్షిత 10వ తరగతి హైస్కూల్ మల్లాపూర్, గ్రూప్ క్విజ్ పోటీలో కొదురుపాక హైస్కూల్ విద్యార్థులు మొదటి విజేతలుగా, మల్లాపూర్ హైస్కూల్ విద్యార్థులు రెండవ విజేతలుగా, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, బి.ఉషరాణి, రాములు, సీనియర్ టీచర్స్ దుర్గరెడ్డి, నర్సయ్య, మోహనకృష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


# బాధితునికి మొబైల్ ఫోన్ అప్పగింత



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండలానికి చెందిన ఎం. గోపాల్ తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ను కనుగొని శుక్రవారం ఎస్సై సాయన్న పోలీస్ స్టేషన్ లో బాధితునికి తిరిగి ఫోన్ ను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐ, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**వేద న్యూస్, , ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామ శివారులో సదర్మాట్ ప్రాజెక్టు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే,నిర్మల్ జిల్లా మామడ మండలం పోన్కల్ గ్రామానికి చెందిన పల్లికొండ సిద్ధార్థ మధ్యాహ్నం సమయంలో చేపలు పట్టుటకు మూలరాంపూర్ గ్రామ శివారులోని సదర్ మట్ ప్రాజెక్టు గేట్ నెంబర్ 52 వద్ద వల తో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు ముందుకు పడి తలకి బలమైన గాయమై నీటిలో మునిగి చనిగపోయాడని మృతుడి తండ్రి పల్లికొండ గంగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ తెలిపారు.

# వందేమాతరం నినాదం

## ఆంగ్లేయుల గుండెల్లో రైలు పరిగెత్తించింది




**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో దొంతి దేవేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాలేజీ జంక్షన్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ వరకు జరిగింది. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ మాజీ ఎమ్మెల్యే తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఆ రోజుల్లో వందేమాతరం నినాదం ఆంగ్లేయుల గుండెల్లో రైలు పరిగెత్తించింది అని అన్నారు. ఆ స్ఫూర్తి నినాదం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది కావున దేశ మొత్తం మీద 120 కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీంట్లో ప్రతి ఒక్క భారత పౌరుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ నాగపూరి రాజమౌళి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, నిషిధర్ రెడ్డి, చౌడ రమేష్, బలరాం, యోగానంద, రవి కిరణ్ గౌడ్, చాడా స్వాతి, వసంత,మురళి,నాగపూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వాహనాల సమాచారం యాప్‌లో నమోదు తప్పనిసరి

**– కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**వేద న్యూస్, హనుమకొండ :**

చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బల్దియా బాలసముద్రంలో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో శుక్రవారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి షెడ్ తో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహన మరమ్మత్తుల సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాల సమాచారంతోపాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన బ్రేక్ డౌన్ అయిన వాహనాల సమాచారాన్ని కమిషనర్ అడిగి తెలుసుకొని వాటిని ఇక్కడే పార్కింగ్ చేయాలని చెత్త తరలింపు పూర్తి కాగానే మధ్యాహ్నం 2 గం.లోపు వాహనాలను వెహికల్ షెడ్ లోని ఉంచాలని మర మ్మత్తులకు గురి అయిన వాహనాలకు వెంటనే రిపేరింగ్ లు పూర్తి చేయించాలని టైర్ల పంక్చర్ ల నిర్వహణకు 3, రిపేరింగ్ లు చేయడానికి 3 సిబ్బందిని కేటాయించాలని ట్రాన్స్ఫర్ స్టేషన్లో నిర్వహణకు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని సమగ్ర సమాచారాన్ని అట్టి యాప్ లో ఇక్కడ బాధ్యతలు నిర్వహించు అధికారులు నమోదు చేయాలని సమాచార నమోదు బాధ్యత అట్టి అధికారిదేనని నిర్దిష్ట సమయం లో చెత్త సేకరణ తరలింపు వాహనాలు వెళ్ళిపోవాలని సానిటరీ సూపర్ వైజర్ లు ఇన్స్పెక్టర్ లు ఇట్టి ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షణ చేయాలని షెడ్ ఆవరణ లో వృధాగా పడి ఉన్న స్క్రాప్ కు వెంటనే టెండర్ పిలిచి క్లియర్ చేయాలని అన్నారు. వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు వాటికి రెగ్యులర్ సర్వీసింగ్ లు చేసేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఈఈ లు రవికుమార్, మాధవి లత, డిఈ రాజ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ నరేందర్, ఏఈ సంతోష్ కుమార్, ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలి

**– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు**



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేదంటే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల పోరాటంతో శాసనసభలో బీసీలకు స్థానిక సంస్థలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి చేతులు దులుపుకుందే తప్ప కేంద్ర ప్రభుత్వంపై చేయాల్సిన ఒత్తిడి చేయలేదన్నారు. అన్ని పార్టీల మరియు బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నీటి మూటైందన్నారు. బీసీ రిజర్వేషన్లు పార్లమెంటు ఆమోదించి రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుకుంటే అమలు కాదనేది ప్రతి ఒక్కరికి తెలిసిందేనన్నారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యాచరణ రూపొందించకుండ పాత విధానం లోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా అందుకు 12వ తేదీన క్యాబినెట్ సమావేశం జరగబోతుందని వార్తలు వస్తున్నాయని అదే గనుక నిజమైతే రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల ఆగ్రహాన్ని చవిచూడవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, బిజెపి తన బీసీ వ్యతిరేక వైఖరి విడనాడాలని లేనిచో కేంద్ర ,రాష్ట్ర పాలకులు బీసీ ద్రోహులుగా మిగిలి పోతారని వెంకట్రాములు హెచ్చరించారు.

# వందేమాతరం నినాదం హైదరాబాదు

## విమోచనకు జ్వాలను వెలిగించింది..!



**వేద న్యూస్, హైదరాబాద్ :**

హైదరాబాదు విమోచన యోధుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి శుక్రవారం "వందే మాతరం" నినాదం దేశభక్తిని మేల్కొలిపి, నిజాం పాలన నుంచి హైదరాబాదును విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఆ నినాదం జాతి గర్వాన్ని రెచ్చగొడి, స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులకు అపార ధైర్యం నింపిందని గుర్తుచేశారు. దేశమాత విమోచన కోసం అంకితభావంతో పోరాడిన వీరులందరికీ తల వంచి నివాళి అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ కే. లక్ష్మణ్, డీకే అరుణ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నట్టం రాంచందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కిషన్ రెడ్డి స్వదేశీ ప్రతిజ్ఞ స్వీకరించారు. స్వావలంబన, ఆత్మనిర్భర భారత్ భావజాలానికి కట్టుబడి ఉండాలని, దేశీయ ఉత్పత్తుల ప్రాధాన్యతను పెంపొందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక, సాంస్కృతిక స్వాతంత్ర్యం కోసం స్వదేశీ భావజాలం మరింతగా బలపడాలి అని పేర్కొన్న కిషన్ రెడ్డి, "ఆత్మనిర్భరత కేవలం ఆర్థిక విధానం కాదు, అది దేశభక్తి పట్ల మనకున్న బాధ్యత" అని అన్నారు.

# సకల సమస్యలకు పరిష్కారం సోషలిజమే




**వేద న్యూస్ :పార్వతీపురం మన్యం జిల్లా :**

గిరిజన సామాజిక భవనంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోషలిజం విశిష్టత–సామ్రాజ్య వాద దోపిడి అనే అంశంపై యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళి మోహన్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టు బడిదారి, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు వేగవంతం అయిన క్రమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టి వేయబడ్డారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను ప్రపంచ వ్యాప్తంగా పాలకులు అవలం బిస్తున్నారని, మనదేశంలో కూడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు దాసోహం అయ్యాయని విమర్శించారు. ఇటీవల కాలంలో అమెరికన్ సామ్రాజ్య వాదానికి ప్రత్యామ్నాయంగా చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు రావడం మంచి పరిణామం అని తెలిపారు. 1917 లో విజయవంతమైన రష్యన్ విప్లవం సోషలిస్టు విధానాలతో ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని ,అదే స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, రైతాంగ సమస్యల పరిష్కారానికి , కార్మిక వర్గ హక్కులు కాపాడేందుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య్ర కమంలో ప్రజాసంఘాల నాయకులు కె గంగు నాయుడు, ఎం తిరుపతి రావు, ఎన్ వై నాయుడు, వి ఇందిర,వై మన్మధరావు, కె రామస్వామి, రెడ్డి వేణు,రెడ్డి ఈశ్వరరావు, బి లక్ష్మి, ఆర్ శ్రీదేవి,గొర్లి వెంకటరమణ, బి వి రమణ, కె భాస్కరరావు, బంటు దాసు కె సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 30 నుండి వైకుంఠ ద్వార దర్శనం

**– తిరుమలలో డిసెంబరు 30 నుండి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనం**

**– డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**




**వేద న్యూస్, తిరుమల:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 8వ తేదీ వరకు భక్తులకు శ్రీవారి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం ఆఫ్లైన్, ఆన్ లైన్ టోకెన్ల జారీ విధి విధానాలు త్వరలో తెలియజేస్తామని టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో 17 మంది భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

గ్రేటర్ వరంగల్ 21 డివిజన్ ఎల్బీనగర్‌లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఎల్బీనగర్‌కు చెందిన పాశికంటి రాధికకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. 21 డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ఫురా?న్ సహకారంతో పనులు ప్రారంభించారు. ఆగస్టులో మొదటి బిల్లు, సెప్టెంబర్ నెలలో రెండు, మూడవ బిల్లులు విడుదల చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు రూ. 4 లక్షలు పాశికంటి రాధిక బ్యాంకు అకౌంట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జమ చేసింది. శుక్రవారం ఎల్బీనగర్‌లో రాధిక ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి కార్పొరేటర్ ఫురా?న్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కార్పొరేటర్ ఫురా?న్ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన మాకు సొంత ఇంటి కల సకారం అయిందని లబ్ధిదారులు పాశికంటి రాధిక రమేష్ దంపతులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ ఫురా?న్ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

వేద న్యూస్

శనివారం నవంబర్ 08, 2025

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం..!

### - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




**వేద న్యూస్,హుస్నాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం రోజున పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 8400కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదల చేయాలని గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, స్వచ్ఛందంగా వారికి వారే కళాశాలను బంధు చేసి నిరసన వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. ప్రభుత్వ తీరుతో పేద విద్యార్థులు నష్టపోతున్నారని,చదువులకు దూరమై ఒకేసారి పరీక్షలు రాయాలంటే విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దాంతో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్, మహేష్,రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలు ఆత్మ విశ్వాసం పెంచుతుంది

**వేద న్యూస్, చొప్పదండి రామడుగు:**




కేవలం తరగతి గదిలోనే కూర్చుండ బెట్టి పాఠాలు బోధించడంతోనే సరిపెట్టవద్దు వారికి అవకాశం ఉన్న చోట పోటీల్లో పాల్గొనే విధంగా వెన్నంటి నిలువాలని మండల విద్యాధికారి రంగనాథ శర్మ పేర్కొన్నారు. టీ షాట్, టి ఎస్ జీ హెచ్ ఎం వారు మండల కేంద్రంలో శుక్రవారము వ్యాస రచన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు రంగనాథ శర్మ చేతుల మీదుగా విద్యార్తులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పోటీ పరీక్షల్లో తనకు వచ్చిన మార్కుల ఆధారంగా తనకు ఇంకా మున్ముందు రాయాలనే చదవాలనే సంకల్పం పెరుగుతుందన్నారు.

# రెండు ట్రాక్టర్లు సీజ్.. ఇద్దరికి రిమాండ్



**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులోని ముసుకుపల్లి వాగు నుండి గురువారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమానులైన కొందిపప్పుల రాజు మరియు కొందికప్పుల ప్రవీణ్ అను వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందనీ ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# వందేమాతర గీతం ఆలాపన

**వేద న్యూస్,బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజు ఉదయం వందేమాతరం, జాతీయ గీతం, ఆలపించారు దేశభక్తి ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన "వందేమాతర" గీతం ఈ సంవత్సరం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం ఇప్పటికి ప్రజలు గుండెల్లో అదే ఉత్సాహం నింపుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్, స్టేషన్ సిబ్బంది,స్కూల్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు..!



### - రుద్రవరం - అనుపురం గ్రామాల ప్రయాణీకుల ఆవేదన
### - కరీంనగర్ - వేములవాడ రూట్‌లో ప్రయాణీకుల కష్టాలు

**వేద న్యూస్,వేములవాడ:**

కరీంనగర్ నుండి వేములవాడ వైపు వెళ్లే రహదారిపై పల్లెప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం,అనుపురం గ్రామాలకు చెందిన మహిళలు, విద్యార్థినిలు నిత్యం వేములవాడకు ఉద్యోగాలు, విద్యార్థుల ప్రయాణాల కోసం బయలు దేరుతుంటారు. అయితే ఇటీవల కాలంలో ఆర్టీసీ అధికారులు ఆ రూట్‌లో ఆర్డినరీ బస్సులను తగ్గించి, ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచడంతో సమస్యలు మరింత తీవ్రత రమయ్యాయి. ఎక్స్ప్రెస్ బస్సులు పల్లె స్టేజీల వద్ద ఆగకపోవడంతో మహిళలు,విద్యార్థినిలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. సమయానికి పాఠశాలలు,కళాశాలలు, కార్యాలయాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. "బస్సు కోసం ఎంతసేపు వేచి చూసినా ఆర్డినరీ బస్సులు రావడం లేదు. ఎక్స్ప్రెస్ బస్సులు స్టేజీ వద్ద ఆగడం లేదు. రాత్రి డ్యూటీలు ముగించుకొని ఇంటికి వెళ్లడానికి కూడా సరైన బస్సులు లేవు. కనీసం రాత్రి సమయాల్లో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కించి మా స్టేజీ వద్ద దించేందుకు అనుమతించాలి," అని మహిళలు, విద్యార్థినిలు కోరుతున్నారు. వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్క రించేందుకు తక్షణమే ఆ రూట్‌లో ఆర్డినరీ బస్సుల సంఖ్యను పెంచాలని,రాత్రి సమయాల్లో కూడా సేవలు అందుబాటులో ఉంచాలని వారు సంబందిత ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

**వేద న్యూస్ శాయంపేట:**




సి యస్ ఐ బి జె యం ఉన్నత పాఠశాల కాట్రపల్లిలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చెరియన్ ,ప్రిన్సిపాల్ డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయులు అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. తదనంతరం వందేమాతరం గూర్చిన పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించి పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు రాజు నాయక్, రాజన్న, సత్యం, ప్రవళిక, బిజయ్, శైలజ, జెస్విన్, మౌన్యా, లిబీ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్

### - యజమాని, డ్రైవర్లపై కేసు నమోదు



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా కథలాపూర్ నుండి నిర్మల్ వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆర్ఐ కాంతయ్య ఫిర్యాదు చేయగా, ఇసుక లారీని పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ అనిల్ తెలిపారు. బోధన్‌కు చెందిన లారీ యజమాని నయీముద్దీన్ (35), డ్రైవర్ షేక్ జాబుపాషా (35)లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ హెచ్చరించారు.

# అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10:30 గంటల సమయంలో బోయినిపల్లి రామాలయం సమీపంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని బోయినిపల్లి పోలీసులు పట్టుకున్నారు. నిందితులు కోట పొచయ్య (27), రేకుర్తి గ్రామం,అలాగే నల్లగొండ రాకేష్ (29), బోయినిపల్లి గ్రామానికి చెందినవారు. వీరు రేషన్ కార్డు దారుల వద్ద నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు ఘటన స్థలంలో సుమారు 4 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, ఎక్స్ఎల్ మోపెడ్ ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా లేదా అమ్మకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రమాకాంత్, తెలిపారు.

## బీసి సంఘాల నాయకుల
# ముందస్తు అరెస్టు

**వేద న్యూస్, చొప్పదండి :**



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కరీంనగర్ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను పోలీస్ ముందస్తు అరెస్టు చేశారు. ఈ అరెస్టు సందర్భంగా బీసీ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల సురేష్, చొప్పదండి మండల బీసీ సంఘం అధ్యక్షులు ఏగొల్లపు రాజకుమార్ మాట్లాడుతూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. తమను ముందస్తుగా అరెస్టు చేయడం పట్ల ప్రజాస్వామ్యంలో నిరసనలు, ధర్నాలు తెలిపే హక్కు అందరికీ ఉందని అన్నారు.

# పరామర్శ..

**వేద న్యూస్,కరీంనగర్:**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో జర్నలిస్ట్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, కుటుంబానికి ఇటీవల వారి నాన్న మరణించగా గూడ రమేష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను
# పరామర్శించిన కవిత



తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు గతంలో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో జరిగాయని, రాజకీయ ఆరోపణ-ప్రత్యారోపణలకు పదును పెట్టకుండా బాధ్యతలు స్వీకరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికులు సురక్షిత రహదారుల కోసం ఆందోళన చేసినందుకు కేసులు పెట్టడం అన్యాయమని కవిత అన్నారు. ఆ కేసులను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రహదారి మరమ్మతులు ఆలస్యం లేకుండా చేపట్టాలని, సంబంధిత కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున, గాయపడిన వారికి రూ.10 లక్షల పరిహారం అందించాలని కవిత డిమాండ్ చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

వేద న్యూస్

శనివారం నవంబర్ 08, 2025

## రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష



– అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్

**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని బోయి సంఘంలో శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు దంత వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క శిబిరంలో 126 మంది రోగులు వైద్య సేవలను అందుకున్నారు ఇందులో 32 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తము బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారికి రోగుల జాబితాను పంపించడం జరిగింది. ఇందులో అవసరమైన రోగులకు కంటి చుక్కల మందులు, టూత్ పేస్టులు, నొప్పుల మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ కె.వి మోహన్ మాట్లాడుతూ జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఇందులో చాలామంది రోగులు హాజరై వారి యొక్క రోగాలకు చికిత్సలు అందుకోవడం జరిగింది. అని ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన లయన్స్ కంటి ఆసుపత్రి బోధన్ వారికి మరియు దంత వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ గుండూరు ప్రశాంత్ గౌడ్, జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే, లయన్ గాండ్ల మధు మరియు మంజరి సీతారాం, మంజరి రాజు, బోయి సంగం అధ్యక్షులు సాయిలు, లక్ష్మణ్, ఉరడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించిన కలెక్టర్

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని , అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.



గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్ ఈ సందర్భంగా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు,తరగతి గదులను, వంటశాలలను, స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన రవ్వ ఉండడంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని డిటీడీఓ ను ఆదేశించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం పై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వేడి నీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యులు రామ్ దాస్ , వార్డెన్ యాకుబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతం ఆలాపన

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం శుక్రవారం బంకించెంద్ర చేటర్జి, వందేమాతరం జాతీయ గీతంను రచించి నేటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా 150 వ వసంతోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయము, నందు వందేమాతరం, జాతీయ గీతాలాపనను, యం పి డి ఓ భీమ జయశీల, ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రంకు డాక్టరేట్

– ప్రదానం చేసిన గవర్నర్




**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అర్థ శాస్త్ర విభాగ అధిపతి కొక్కుల రాజేంద్రంకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రాజేంద్రం డాక్టరేట్ అందుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని చేనేత సహకార కార్మికుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై థీసిస్ ను రాజేంద్రము సమర్పించారు. సదరు అంశంలో ఆయనకు డాక్టరేట్ లభించింది.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో వందేమాతర గీతాలాపన

**వేద న్యూస్, మరిపెడ :**



వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రభుత్వం 7 -11-2025 నుండి 7- 11-2026 సంవత్సరం మొత్తం వందేమాతర గీతం వేడుకలు జరుపుకోవాలని నిర్వహించింది. ముందుగా దేశవ్యాప్తంగా ఉదయం 10 గంటలకు భారతీయులందరూ వందేమాతర గీతాలాపన చేయాలని చెప్పిన కారణంగా మరిపెడ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వందేమాతర గీతమును ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ వందేమాతరం అనగా భారత మాతా నీకు వందనం అనే అర్థాన్ని తెలియజేస్తూ, దేశభక్తిని పెంపొందించి, భారత స్వాతంత్ర్యం పొందడానికి కారణమైన గీతం అని, దీని అర్థాన్ని తెలుసుకొని ప్రతి భారతీయుడు గర్వంగా వందేమాతర గీతాన్ని ఆలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, బాబురావు, అనిత, మంజుశ్రీ, శంకర్, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, మరిపెడ:**



– అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత

అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్ లో షేక్ ఆషిక్, అస్మ దంపతుల కుమార్తె అనయ అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యమని, పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసి ఎదుగుదల బాగుండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు, తాజా ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను ప్రతి రోజు తప్పక తీసుకోవాలని సూచించారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల తల్లి దండ్రులు, అంగన్వాడీ ఆయా తదితరులు పాల్గొన్నారు.

## 'వందేమాతరం' గీతంలో వందనం చేయని కారణం.?



**వేద న్యూస్, యాదగిరిగుట్ట:**

వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం ఆదేశాలతో శుక్రవారం ఉ.10 గంటలకు యాదగిరిగుట్ట ఆలయ సిబ్బంది వందేమాతర గేయం ఆలపించారు. కాగా, ఈ సమయంలో ఒక ఎస్పీఎఫ్ అధికారి, ఆలయ సిబ్బంది ఒకరు సెల్యూట్ సెల్యూట్ చేయకపోవడం గర్హనీయం. మిగతా అందరూ జాతిని జాగృతం చేసిన జాతీయ గీతానికి వందనం సమర్పిస్తుండగా ఇద్దరు మాత్రం అలా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ

**వేద న్యూస్, ధర్మసాగర్ :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలలో 1972 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం అయితా కృష్ణమూర్తి, గంకిడి దామోదర్ రెడ్డి, సోమ ప్రభాకర్, కేదారి, చాడ వెంకట్రెడ్డి, సోమ రాధాకృష్ణమూర్తి గార్లచే ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల బాలబాలికలు అందరికీ స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ చేశారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు కేదారి మాట్లాడుతూ , వారికి విద్యా బోధన చేసిన గురువులు బుర్ర వీరయ్య, కోకిలవాయి సాంబయ్య, హనుమంతరావు ఉక్కు క్రమశిక్షణ తో చదువుకొని పేదరికంలో ఉండే మేమంతా ఆర్థికంగా ఎదిగి మంచి స్థానాలకు చేరుకున్నామని నాటి గురువుల బోధనలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి, పద్మజ ,రాజమ్మ కిరణ్మయి, రామకృష్ణ పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండలంలోని జోగంపల్లి గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి డా ఏం సునిల్ , ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని నూటా ఐదు తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి ఏండి అనిఫా మాట్లాడుతూ ముందు జాగర్తగా రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సి ఎచ్ రమేష్ బాబు , పి రవి , ఎన్ సదానందం, గ్రామ రైతులు ఏదుల గంగయ్య ,లక్కం రవీందర్ ,గోరంటల,ఓదెలు, కత్మండి శంకరయ్య ,ఈజీగిరి రవి ,గోరంటల సాంబయ్య, పల్లెబోయిన రఘు, కౌటం ప్రభాకర్ ,మారబోయిన మల్లయ్య, చెక్క కొమురయ్య ,నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతాలాపన చేసిన ప్రభుత్వ విప్



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

కురుపాం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాఠశాల విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాలాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు వందేమాతరం గీతాలాపన దేశమాత ఆరాధనతో సమానమని, వందేమాతరం గీతంలోని శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ప్రేరణను నింపుతుందని, భవిష్యత్తుకు భరోసాను కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, ఎంపీడీవో, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఎంసీలో వందేమాతర గీతాలాపన



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

"వందేమాతరం" 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాకతీయ మెడికల్ కాలేజీలో సామూహికంగా "వందేమాతరం" గానం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశభక్తి యొక్క ప్రాముఖ్యత మరియు "వందేమాతరం" పాట మనలో కలిగించే ఏకతా, జాతీయ గర్వం గురించి వివరించారు. దేశానికి అంకితభావంతో సేవ చేయాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్..



**వేద న్యూస్ డెస్క్:**

పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజీత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజీత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజీత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజీత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక లోపం..

**వేద న్యూస్ డెస్క్:**

ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలతో 100 పైగా విమానాల రాకపోకలు ప్రభావితం అయ్యాయి.. ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో గురువారం (నవంబర్ 6) సాయంత్రం నుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల ఉదయం నాటికి 100కి పైగా విమానాలు ఆలస్యం అయ్యాయి. విమానాలు రన్‌వేలో పై ఎక్కువసేపు ఎదురుచూస్తున్నాయి.దీంతో ఢిల్లీ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్ళే విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో వ్యవస్థలోని ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాఫ్ట్‌వేర్ లోపం తలెత్తింది. ఇది ఆటో ట్రాక్ సిస్టమ్ ను ప్రభావితం చేసి, విమానాల షెడ్యూల్స్ ఆలస్యమవుతున్నాయి. ఢిల్లీ నుండి బయలుదేరే విమానాలు సగటున 50 నిమిషాలు ఆలస్యం అవుతున్నాయి. దీనివల్ల రావాల్సిన విమానాలు కూడా ప్రభావితమవుతున్నాయి.ట్రావెల్ అడ్వైజరీ జారీ ఢిల్లీ విమానాశ్రయంలో విమాన ప్రయాణాలకు ఆలస్యం కావడంతో ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్, ఇండిగో విమానయాన సంస్థలు ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేశాయి. సమస్య వల్ల అన్ని ఎయిర్‌లైన్స్ విమానాలు ఆలస్యమవుతున్నాయని ఎయిర్‌పోర్ట్, విమానంలో ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుందని ఎయిర్ ఇండియా తమ ప్రయాణికులను అప్రమత్తం చేసింది. సాంకేతిక సమస్యల వల్ల ఢిల్లీ బయలుదేరాల్సిన రావాల్సిన విమానాలు ప్రభావితమవుతున్నాయని ప్రయాణికులు తమ షెడ్యూల్ చెక్ చేసుకోవాలని స్పైస్ జెట్ సూచించింది. ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో విమాన రాకపోకలు ఆలస్యం అవుతున్నాయని ఇండిగో పేర్కొందిసాంకేతిక సమస్య పరిష్కరించడానికి ప్రయత్నంఢిల్లీ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమస్యను పరిష్కరించడానికి టెక్నికల్ టీమ్‌లు పనిచేస్తున్నాయి. శుక్రవారం (నవంబర్ 7) సాయంత్రం కల్లా సాధారణ స్థితికి తిరిగి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ప్రయాణికులు తమ ఎయిర్‌లైన్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో విమాన స్థితిని చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమస్య త్వరలో పరిష్కారమవుతుందని అధికారులు భరోసా ఇచ్చారు. ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, భారతదేశంలోని అత్యంత బిజీ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ప్రపంచ ర్యాంకింగ్ లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు 9వ స్థానంలో ఉంది. ఢిల్లీ విమానాశ్రయం రోజుకు 1500 విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఒక రోజుకు సగటున 2.2 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.. ఏడాదికి సుమారు 8 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు.. సాంకేతిక సమస్యలతో ఢిల్లీ విమాన ఆలస్యాల ప్రభావం ఉత్తర భారత దేశంలోని ఇతర రాష్ట్రాల పైనా పడింది.




# 'బ్రో 2'కూడా రాబోతుందా..




**వేద న్యూస్ డెస్క్:**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్పెషల్ రోల్‌లో కనిపించిన సినిమా 'బ్రో: ది అవతార్'. మెగా హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు సముద్రఖని తెరకెక్కించారు. ఇది తమిళంలో భారీ హిట్ సాధించిన 'వినోదయ సీతం' సినిమాకు తెలుగు రీమేక్‌గా రూపొందింది. జీవితంలో "సమయం" అనే కాన్సెప్ట్ చుట్టూ తిరిగే ఈ సినిమా భావోద్వేగాలతో నిండి ఉన్నప్పటికీ, తమిళంలో సాధించిన విజయం తెలుగులో రిపీట్ కాలేదు. పవన్ కళ్యాణ్ ఇమేజ్‌కి తగ్గ మాస్ ఎలిమెంట్స్ లేకపోవడంతో ప్రేక్షకులు ఈ సినిమాపై అంతగా స్పందించలేదు.అయితే, సినిమా విడుదల సమయంలోనే సముద్రఖని 'బ్రో 2' గురించి సూచనలు ఇచ్చాడు. తాజాగా "కాంత" సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న సముద్రఖని, మళ్లీ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు స్పందించిన ఆయన.. "బ్రో 2 స్క్రిప్ట్ రెడీగా ఉంది. పవన్ కళ్యాణ్ సార్ ఎప్పుడు ఒకే అంటే, అప్పుడే సినిమా సెట్స్‌పైకి వెళు తుంది," అని వెల్లడించాడు. ఈ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఇటీవల పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తర్వాత సినిమాలకు విరామం ఇవ్వొచ్చని వార్తలు వచ్చినప్పటికీ, ఆయన స్వయంగా 'ఓజీ' సినిమా ప్రీక్వెల్, సీక్వెల్ ప్లాన్‌లో ఉన్నట్లు వెల్లడించారు. దీంతో పవన్ సినీ కెరీర్‌కి ఇంకా ముగింపు రాలేదని స్పష్టమవుతోంది.ఇప్పుడు సముద్రఖని చేసిన ప్రకటనతో 'బ్రో 2' కూడా నిజంగా రూపుదిద్దుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, సమయం దొరికినప్పుడు మళ్లీ సినిమాలపై దృష్టి సారించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఫ్లాప్ టాక్ తెచ్చుకున్న 'బ్రో' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ 'బ్రో 2' ప్రేక్షకులను మెప్పించగలదా? పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? అన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# వీడ్కోలు వార్తలకు చెక్..

## – ఐపీఎల్‌కు రెఢీ అవుతున్న ధోనీ..!



**వేద న్యూస్ డెస్క్:**

ఐపీఎల్ అభిమానులకు గుడ్‌న్యూస్. వచ్చే సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనే వార్తలకు ఎండ్‌కార్డ్ పడింది. ఫ్రాంచైజీ క్రికెట్‌లో రారాజుగా వెలుగొందుతున్న మహీ భాయ్ మరో సీజన్‌కు సన్నద్ధమవుతున్నాడు. శరీరం సహకరిస్తే మరో సీజన్ ఆడుతానని ఇదివరకే ప్రకటించిన ధోనీ.. మరోమారు పసుపు జెర్సీతో స్టేడియాలను దద్దరిల్లేలా చేయనున్నాడు. అవును.. ధోనీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని క్రిక్‌బజ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ పంచుకున్నాడు. మీరు విన్నది నిజమే. ఐపీఎల్ 19వ సీజన్‌లో ధోనీ ఆడుతున్నాడు అని ఆయన తెలిపాడు.భారత కెప్టెన్‌గానే కాకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తనదైన ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన ధోనీ.. వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టాడు. మరో సీజన్‌కు నేను రెఢీ అంటూ తనపై కొండంత ప్రేమ కురిపిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ సీఎస్కే ఫ్యాన్స్‌ను సంబురాల్లో ముంచెత్తాడీ వెటరన్. శుక్రవారం 'క్రిక్‌బజ్'తో మాట్లాడిన సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ అమితానందంతో ఈ విషయాన్ని బహిర్గతం చేశాడు.'వచ్చే సీజన్‌లో ఆడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని ధోనీ మాతో చెప్పాడు. అతడి నిర్ణయం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. అనుభవజ్ఞుడైన ధోనీ యువతరానికి మార్గనిర్దేశనం చేయడంలో కీలకం కానున్నాడు' అని విశ్వనాథన్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా సంజూ శాంసన్ (%ఖుఅయబ ఖుఎంశీఅ%)ను రాజస్థాన్ రాయల్స్ నుంచి కొనడంపై గురించి చర్చలు జరుగుతున్నాయని విశ్వనాథన్ తెలిపాడు. నవంబర్ 10, 11వ తేదీల్లో సీఎస్కే యాజమాన్యం, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో ధోనీ సమావేశం అవుతాడని సమాచారం. సీఎస్కే భవిష్యత్ గురించి.. వేలంలో కొనాల్సిన ఆటగాళ్ల గురించి చర్చించే అవకాశముందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి

**234 మ్యాచ్‌లు.. 4,865 పరుగులు**

పద్దెనిమిదో ఎడిషన్ ముందు కెప్టెన్సీ వదులుకున్న ధోనీ.. సీజన్ మధ్యలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఎడమచేతి బొటనవేలి గాయంతో టోర్నీకి దూరమయ్యాడు. దాంతో, మళ్లీ సీఎస్కే సారథ్యాన్ని చేపట్టిన తాల.. కుర్రాళ్లో ఆత్మవిశ్వాసం నింపుతూ జట్టులో స్ఫూర్తి రగిలించాడు. ఈ సీజన్‌లో ఫినిషర్‌గానూ రాణించిన ధోనీ.. 13 ఇన్నింగ్స్‌ల్లో 196 రన్స్ కొట్టాడు. ఇప్పటివరకూ ఎల్లో జెర్సీతో 234 మ్యాచ్‌లు ఆడిన ధోనీ.. 4,865 పరుగులు సాధించాడు. ఏకంగా ఐదు పర్యాయాలు (2010, 2011, 2018, 2021, 2023) సీఎస్కేను ఐపీఎల్ విజేతగా నిలిపాడు.